విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell:9247819181, 8309605189

TITLE Code TEL TEL12230
# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల    బుధవారం 10 జులై 2024    పేజీలు : 4 వేల : రూ.2

## రష్యా పర్యటనలో భారత ప్రధాని మోదీ...




**మన వార్త** భారత ప్రధాని మోదీ రష్యా పర్యటన ఆసక్తి రేపుతోంది. రష్యాతో భారత్ కు గ్యాప్ వచ్చిందని, విభేదాలు పెరిగాయని, ఇక ఈ బంధం తెగినట్లేనని ఒకవైపు ఊహాగానాలు.మరోపక్క యుక్రెయిన్, రష్యా యుద్ధం తర్వాత మోదీ ఫస్ట్ టైమ్ మాస్కోలో పర్యటిస్తున్నారు. అగ్రరాజ్యం అమెరికా ఆంక్షలను కాదని భారత్ రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తోంది. ఇండియాతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూనే డ్రాగన్ కంట్రీ చైనాతో చెట్టాపట్టాలేసుకుంటోంది రష్యా. ఇలాంటి విచిత్ర పరిస్థితుల్లో మోదీ రష్యా టూర్ చాలా ఇంట్రస్టింగ్ గా మారింది. రష్యాతో భారత్ బంధం బలపడుతోందా? ఇంతకీ ప్రధాని మోదీ వ్యూహం ఏంటి?భారత ప్రధాని మోదీ రష్యా టూర్ వెనుక బలమైన త్రిశూల వ్యూహం ఉందా? ఒక పక్క నాటో దేశాలన్నీ యుక్రెయిన్ కు మద్దతుగా నిలుస్తున్న వేళ మోదీ రష్యాలో పర్యటించడం, ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ తో ద్వైపాక్షిక సంబంధాలు నెరపటం దేనికి సంకేతం? పశ్చిమ దేశాలన్నీ ఈ టూర్ ని ఆసక్తికరంగా గమనిస్తున్నాయి. అగ్రరాజ్యం అమెరికా, ప్రత్యర్థి దేశం చైనా కూడా మోదీ రష్యా పర్యటనపైనే చూపు తిప్పాయి. ఇంతకీ ఇండియా వ్యూహం ఎలా ఉందోచూడాలి.

## తెలంగాణలో మళ్లీ టీఆర్ఎస్...




**మన వార్త** జాతీయ రాజకీయాలంటూ పార్టీ పేరు మార్చుకొని బీఆర్ఎస్ గా మారిన గులాబీ పార్టీ పీఛేముడ్ అననుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పేరిట ఎన్నికలకు వెళ్లిన బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. 39 ఎమ్మెల్యే సీట్లు గెలిచి ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇందులో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత ఓటమి.. ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ కు చెందిన శ్రీగణేశ్ గెలుపుతో.. బీఆర్ఎస్ బలం కాస్తా.. 38కి పడిపోయింది. తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవకపోవడం 15 చోట్ల మూడోస్థానానికి పడిపోవడం.. చాలా స్థానాల్లో డిపాజిట్లు కోల్పోవడంతో కారు పార్టీ ఉక్కిరి బిక్కిరయ్యింది.గెలిచిన ఎమ్మెల్యేల్లో ఇప్పటి వరకు ఏడుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే ఆరుగురు ఎమ్మెల్సీలు కూడా హస్తం పార్టీలో చేరారు. వరుస వలసలు గులాబీ అధినేతకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇవాళ తనతో సమావేశానికి హాజరైన వారు తెల్లారేసరికి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవుతుండడాన్ని గులాబీ బాస్ జీర్ణించుకోలేక పోతున్నారట. దాదాపు రెండు దశాబ్దాలకు పైగా కలిసొచ్చిన టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చడం ద్వారా ప్రజలతో గ్యాప్ ఏర్పడిందని పార్టీ నాయకత్వం భావిస్తున్నదని సమాచారం. ఇవాళ ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలోనూ మాజీ మంత్రి కేటీఆర్ ఇదే అంశాన్ని ప్రస్తావించారు.విభజన అంశాలను, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను తెరమీదకు తెచ్చి పార్టీని ప్రజల్లో ఉంచేందుకు టీఆర్ఎస్ గా మార్చడమే ఏకైక పరిష్కారమని భావిస్తున్నట్టు తెలుస్తోంది.

## తెలంగాణను హెచ్చరించిన వాతావరణ కేంద్రం



హైదరాబాద్ : తెలంగాణలో రెండురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సోమవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం వాయువ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని సగటు సముద్రమట్టానికి 3.1 నుంచి 7.6 కిలోమీటర్ల మధ్య ఎత్తులో ఉన్నట్లు తెలిపింది.బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు చాలాచోట్ల కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నారాయణపేట జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

# స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**మన వార్త** స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మహబూబ్ నగర్‌లో ఏర్పాటు చేసిన సభలో రేవంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలోనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల కోసం నాయకులు పని చేయాలని.. కార్యకర్తల్ని సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలుగా గెలిపించాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టులు ఇచ్చి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ గెలుపుకు కృషి చేసిన కార్యకర్తల్నే కుర్చీలో కూర్చొబెట్టాలనే నేతలకు చెప్తున్నానని.. నాకు వచ్చిన సీఎం పదవి కార్యకర్తల కష్టం, త్యాగాల ఫలితమేనని ఎమోషనల్ కామెంట్స్ చేశారు. కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తల్ని తప్పకుండా అదుకుంటామన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలను హింసించారని, కాంగ్రెస్ కార్యకర్తలపై దాడుల సమయంలో కేసీఆర్ రాజనీతి ఎక్కడ పోయిందని ప్రశ్నించారు. కేసీఆర్‌కు కాంగ్రెస్ పార్టీ ఉసురు తగిలిందని తనదైన శైలీలో రేవంత్ విమర్శలతో విరుచుకుపడ్డారు. కాగా, రాష్ట్రంలో సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవి కాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో త్వరలోనే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం అవుతున్నాయి.

## తెలంగాణ రైతులకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్...




**మన వార్త** తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్.. 2024, ఆగస్ట్ 15వ తేదీలోపు బ్యాంకుల్లోని 2 లక్షల రూపాయల అప్పు మాఫీకి సంబంధించి మంత్రి పొంగులేటి శ్రీనివాసులరెడ్డి మంచి విషయం చెప్పారు.రుణ మాఫీకి సంబంధించిన విధివిధానాలను 2 రోజుల్లో విడుదల చేస్తున్నామని వెల్లడించారాయన. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా.. జూలై 9వ తేదీ ఈ విషయాన్ని స్పష్టం చేశారాయన. రెండు రోజుల్లో రుణమాఫీ గైడ్లెన్స్ విడుదల చేస్తామన్నారు.ఆగస్టు 15 లోగా పూర్తి చేస్తము..నిధుల సమీకరణ స్టార్ట్ అయింది..రేపు రైతు భరోసా పై ఖమ్మం లో అభిప్రాయం సేకరణ స్టార్ట్ చేస్తున్నాము..రైతులు, ఉద్యోగులు, మేధావులు, రైతు సంఘాల నేతలు అభిప్రాయం లు తీసుకుంటున్నాము.. నేను ఇంత వరకు రైతు బంధు తీసుకోలేదు చెక్ లు ఇచ్చిన తిరిగి ఇచ్చానని చెప్పారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

## పింఛన్లపై కీలక నిర్ణయం తీసుకున్న సీతక్క



హైదరాబాద్ **మన వార్త** : తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త పింఛన్లు ఎప్పుడు ఇస్తుందో అని ఎంతోమంది ఎదురుచూస్తున్నారు. తాజాగా వీటికి సంబంధించి రాష్ట్ర మంత్రి సీతక్క కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా కొత్తగా పింఛన్ల కోసం అర్హుల జాబితాను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించింది. వీటితోపాటు గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న పింఛన్ల దరఖాస్తులపై నివేదిక సమర్పించాలన్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగానే చేయూత పథకం కింద పింఛన్లను పెంచబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం స్టోన్ కట్టర్లు, చేనేత, ఫైలేరియా రోగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, డయాలసిస్ రోగులు, ఎయిడ్స్ రోగులు, గీత కార్మికులు, బీడీ కార్మికులకు పింఛన్లు అందజేస్తున్నారు. ఆసరా కింద రూ.2016, దివ్యాంగులకు రూ.3016 ఇవ్వనుండగా చేయూత కింద దివ్యాంగులకు రూ.6వేలు, ఇతరులకు రూ.4వేలు అందించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది. దరఖాస్తుదారులు తెలంగాణకు చెందివుండాలి. ఆర్థికంగా వెనకబడిన కుటుంబానికి చెందినవారై ఉండాలి. స్టోన్ కట్టర్లు, చేనేత, ఫైలేరియా రోగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, డయాలసిస్ రోగులు, ఎయిడ్స్ రోగులు, గీత కార్మికులు, బీడీ కార్మికుల్లో ఏదైనా ఒక వర్గానికి చెందినవారై ఉండాలి. దీనికి సంబంధించిన పూర్తి పత్రాలు ఉండాలి. అవసరమైన పత్రాలు ఆధార్ కార్డ్ ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం జనన ధ్రువీకరణ పత్రం (వయసు కోసం) వైద్యుల ధ్రువీకరణ పత్రం రేషన్ కార్డు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు బ్యాంక్ ఖాతా జతపరచాలని తెలిపారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## మాపై మేము ఎందుకు అలుగుతాము..?



– అలగలేదని ఫుల్ క్లారిటీ ఇచ్చిన మంత్రి

హైదరాబాద్ **మన వార్త** : భాగ్యనగరంలోని బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవంలో ప్రోటోకాల్ రగడ నెలకొనడంతో నానా రచ్చ జరిగినట్లు వార్తలు గుప్పుమన్న సంగతి తెలిసిందే. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడానికి వెళ్లినప్పుడు ఆలయ అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మిలు అలకబూనారు.! అంతేకాదు.. ఆలయం బయట అరుగు మీదే కూర్చుండి పోయారు.! అయితే అసలేం జరిగిందనే దానిపై మంత్రి, మేయర్ ఇద్దరూ ఫుల్ క్లారిటీ ఇచ్చుకున్నారు. తాను అలిగినట్లు వస్తున్న వార్తలను పొన్నం ఖండించారు. 'నేను అలగలేదు. మహిళలు వెళ్లే సమయంలో తోపులాట జరిగింది. మేయర్ విజయలక్ష్మి కూడా తోపులాటలో ఇబ్బంది పడ్డారు. తోపులాట నిలువరించేందుకు కొద్దిసేపు ఆగి అధికారులతో మాట్లాడాం. తోపులాట జరుగుతుంటే ఏం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించాం. అమ్మవారి భక్తులం ఎందుకు అలుగుతాము..?. మహిళా రిపోర్టర్‌కు ఎదురైన చేదు అనుభవానికి క్షమాపణ చెబుతున్నాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తాం' అని పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. ఇదే ఘటనపై మేయర్ కూడా స్పందించారు. మా ప్రభుత్వంలో మాపై మేము ఎందుకు అలుగుతాము..? తోపులాట వల్ల మహిళలు ఇబ్బంది పడుతున్నామని బయటే ఆగాం. అధికారులతో మాట్లాడి క్రౌడ్ మేనేజ్ చేయించాం. అమ్మవారి ముందు అలగడం ఉండదు' అని విజయలక్ష్మి ఘటనపై వివరించారు. కాగా.. తోపులాటలో మేయర్‌కు గాయాలు కూడా అయినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అటు మంత్రి, ఇటు మేయర్ ఇద్దరూ అధికారులపై రుసరుసలాడారని.. దీంతో ఇది పెద్ద బర్నింగ్ టాపిక్ అవ్వడంతో ఇలా మీడియా ముందుకు వచ్చారనే విమర్శలు అయితే గట్టిగానే వస్తున్నాయి.

## అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి..




**భద్రాద్రి కొత్తగూడెం, జులై 9 (మనవార్త ప్రతినిధి సిహెచ్ వెంకటేశ్వర్లు )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంగన్వాడీ టీచర్లు హెల్పర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచే విషయం పెన్షన్ విషయం ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం 18000 వేతనం అమలు తదితర సమస్యలపై జిల్లాలో ఉన్న ఐదుగురు ఎమ్మెల్యేలు స్పందించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగుతున్న అంగన్వాడీ టీచర్లు,హెల్పర్ల రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు అందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఐసిడిఎస్ శాఖ మంత్రి సీతక్క,రాష్ట్ర ఐసిడిఎస్ అధికారులకు లేఖలు రాసి ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యేలందరూ జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు చేస్తున్న న్యాయమైన పోరాటానికి బహిరంగ మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్ల వద్దకు వచ్చి పోరాటానికి మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఎమ్మెల్యేలు గెలిచిన తర్వాత ఎందుకు స్పందించడం లేదని సిఐటియు ప్రశ్నించింది టీచర్ కు రెండు లక్షలు హెల్పర్ కు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేస్తామని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క అందుకు విరుద్ధంగా జీవో నెంబర్ 10 ఎలా విడుదల చేశారని సిఐటియు ప్రశ్నించింది బలవంతంగా రిటైర్మెంట్ చేసే ప్రక్రియను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు రిటైర్ అవుతున్న టీచర్లు హెల్పర్లకు పెన్షన్ పంపిణీ చేయాలని కనీస పెన్షన్ ఎనిమిది వేల రూపాయలుగా నిర్ణయించాలని సిఐటియు డిమాండ్ చేసింది ఎన్నికల ముగిసిన తర్వాత కార్మికుల సమస్యల గురించి గెలిచిన ఎమ్మెల్యేలు కానీ మంత్రులు కానీ మాటలు చెబుతున్నారు తప్ప ఆచరణలో ఒక్క సమస్య కూడా పరిష్కారం చేయటం లేదని సిఐటియు పేర్కొన్నది ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించాలని జీవో నెంబర్ 10ని సవరించి రెండు లక్షల రూపాయలు టీచర్కు లక్ష రూపాయలు హెల్పర్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి జి పద్మ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే సత్య జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు కళావతి అనసూర్య పుల్లమ్మ కోసం ఆదిలక్ష్మి సుభద్ర లక్ష్మి జ్యోతి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడెం గ్రామంలో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి పూజలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (మన వార్త ప్రతినిధి ఫాల్గుణ)** సుజాతనగర్ మండలం గొల్లగూడెం గ్రామంలో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి పూజలు నిర్వహించు వరి నాట్లు మొదలు పెట్టారు.ఈ కార్యక్రమంలో ముఠామేస్త్రి మాట్లాడుతూ ఈరోజు తొలి రోజు కావడంతో మా గ్రామ దేవత ముత్యాల కు పాలు పొంగించి కొబ్బరికాయలు కొట్టి పూజ నిర్వహించి జరిగింది.మంచి వర్షాలు పడి పాడిపంట మంచిగా పండాలని మా గ్రామ దేవతకు పూజలు చేయడం జరిగిందని చెప్పారు

## వేములవాడలో పట్టణ నాయి బ్రాహ్మణ యూనియన్ ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు



**వేములవాడ, జూలై 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ నాయి బ్రాహ్మణ సెలూన్ షాప్ యూనియన్ పోచమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మరియు వేములవాడ పట్టణ నాయి బ్రాహ్మణ సెలూన్ షాప్ అధ్యక్షులు గడ్డం నవీన్, ఉపాధ్యక్షులు సారాంపల్లి సంతోష్, ఇన్నారం రమేష్, ప్రధాన కార్యదర్శి గంగ పెల్లి చిరంజీవి, ఉప కార్యదర్శి అమృత అనిల్, కోశాధికారి వెలిశాల శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు గడ్డం రాజు, తంగళ్ళపల్లి భూమేష్, ఇన్నారం సాగర్, రవి, శ్రీనివాస్,తిరుపతి,పట్టణ నాయి బ్రాహ్మణ సభ్యులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో గొడుగుల పంపిణీ..



**వేములవాడ, జూలై 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ రాజన్న ఆలయంలో ఎండనకా, వాననక వర్షాకాలంలో విధులు నిర్వహిస్తున్న ఎస్.పీ. ఎఫ్ సిబ్బందికి, హోమ్ గార్డ్స్ కు ట్రస్టు సభ్యులు నగుబోతు రవీందర్ అందించిన గొడుగులు మంగళవారం రోజున రాజన్న ఆలయ కార్యనిర్వాహణాధికారి ఓ.వినోద్ రెడ్డి మరియూ దేవస్థానం సిబ్బంది చే పలువురు ఎస్.పీ.ఎఫ్ సిబ్బందికి, హోమ్ గార్డ్స్ లకు గొడుగుల పంపిణీ నిర్వహించడం జరిగిందని ట్రస్టు సభ్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మున్నూరు కాపు కళ్యాణ మండపంకి భూమి పూజ



**వేములవాడ, జూలై 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్ లో ఎంపీ లాండ్స్ నిధులు 15 లక్షల రూపాయలతో మున్నూరు కాపు కళ్యాణ మండపం నిర్మాణానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ భూమి పూజ చేసి అనంతరం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## వాహనాలు సంబంధించిన అన్ని పాత్రలు కలిగి ఉండాలి..

**-ఏసిపి శ్రీనివాస్ జీ...**




**జమ్మికుంట, జూలై 09( మన వార్త ప్రతినిధి):**వాహనాలు సంబందించిన అన్ని పాత్రలు కలిగి ఉండాలని హుజూరాబాద్ డివిజన్ ఏసిపి శ్రీనివాస్ జీ వాహనదారులకు సూచించారు. జమ్మికుంట పట్టణ సీఐ రవి ఆదేశాల మేరకు పోలీసులు పట్టణంలో వాహనాల తనిఖీ చేశారు.నంబర్ లేని, త్రిబుల్ రైడింగ్,మైనర్ రైడింగ్,సరైన పత్రాలు లేని 53 వాహనాలను పట్టుకొని పోలిస్ స్టేషన్ కు తరలించారు.హుజూరాబాద్ డివిజన్ ఏసిపి శ్రీనివాస్ జీ వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఏసిపి వాహనదారుల తో మాట్లాడుతూ ప్రతి వాహనానికి తప్పకుండా వుండాలి నెంబర్ ప్లేట్ కనబడే విధంగా ఉండాలని నెంబర్ ప్లేట్ల పైన అనవసరమైన రాతలు రాయకూడదని వాహనదారులకు సూచించారు. దానితోపాటు మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానిపై కేసులు నమోదు చేయబడతాయని అంతేకాకుండా భారీగా జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఒక్కొక్క ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణం చేస్తున్నారని ఇది చట్ట వ్యతిరేకమని,ఇకపై ఎవరైనా వాహనానికి సంబంధించిన పేపర్లు లేకుండా నెంబర్ ప్లేట్లు లేకుండా, సరైన పత్రాలు లేకుండా, ట్రిపుల్ రైడ్ చేసినా ,మైనర్లకు వాహనాలు ఇచ్చినా చట్టపరంగా తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అదేవిదంగా వాహనదారులకు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఏ విషయంలోనైనా పోలీసులు మీకు సహకరిస్తారని, పోలీసులకు కూడా మీరు సహకరించాలని చెప్పారు. చట్టబద్ధంగా ఏ పనైనా పోలీసులు చేస్తారని చట్ట వ్యతిరేక పనులు చేస్తే మాత్రం కఠినంగా శిక్షించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ వరగంటి రవి, ఎస్సై రాజేష్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అందరికీ అందని గృహ జ్యోతి..!




**శంకరపట్నం,జూలై 09(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**శంకరపట్నం మండలంలో అర్హులందరికీ గృహ జ్యోతి పథకం అందడం లేదు.అర్హత ఉండి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ దరఖాస్తుల్లో చిన్నచిన్న పొరపాట్లను సాకుగా చూపుతూ అధికారులు వందలాది మందిని గృహజ్యోతికి అనర్హులను చేశారు.గృహ జ్యోతి పథకం లబ్ధిదారుల డేటా ఎంట్రీ చేసే సందర్భంలో ఆపరేటర్లు చేసిన తప్పిదాలు అర్హుల పాలిట శాపంగా మారాయి.ప్రభుత్వం ప్రకటించిన మేర అన్ని అర్హతలు ఉన్నా,200 యూనిట్ల లోపు విద్యుత్ ను ఉచితంగా పొందే అవకాశం చాలామంది కోల్పోతున్నారు. శంకరపట్నం మండలంలోని 24 గ్రామాలలో గత ఏడాది డిసెంబర్28 నుంచి ఈ ఏడాది జనవరి 6 వరకు గ్రామాలలో ప్రత్యేక అధికారులను నియమించి ప్రజాపాలన సభలు నిర్వహించారు.అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న క్రమంలో పథకాల లబ్ధి కోసం ట్రిక్ పెడితే చాలు అని చెప్పడంతో దరఖాస్తుదారులు వివిధ పథకాల పేర్లతో కేటాయించిన బాక్స్ లో ట్రిక్ పెట్టారు.డేటా నమోదులో పొరపాట్లు జరగడంతో గృహజ్యోతి పథకానికి నాట్ అప్లైడ్ అని ఎంట్రీ చేశారు.అట్టి దరఖాస్తుదారులందరికీ ఇప్పటివరకు గృహజ్యోతి పథకం అందడం లేదు, ఇటీవల కాలంలో గ్రామాలలో స్పాట్ బిల్లర్స్ కరెంటు బిల్లులు కొడుతున్న క్రమంలో గృహ జ్యోతి పథకం కింద సబ్సిడీ రానివారు,బిల్లులు రావడంతో అయోమయానికి గురవుతున్నారు.ప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల వివరాలు నమోదు చేసే వెబ్సైట్లో ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో పొరపాట్లను సరిదిద్దే అవకాశం లేకుండా పోయింది.ఓవైపు ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తుండగానే అధికార యంత్రాంగం ప్రత్యేక వెబ్సైట్ను ప్రారంభించి వేగంగా డేటా ఎంట్రీ చేయాలని ఆదేశించడంతో ఆపరేటర్లు పొరపాట్లు చేశారు.దీంతో చాలామందికి గృహ జ్యోతి పథకం వర్తించడం లేదు.రేషన్ కార్డులు లేక మరికొందరు.గత ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. చాలామంది పెళ్లిళ్లు అయ్యి కుటుంబాలు వేరైనప్పటికీ రేషన్ కార్డు లేకపోవడంతో ప్రస్తుత ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్తు అందుకోలేకపోతున్నారు. దీంతో వందలాదిమంది అర్హులైనప్పటికీ రేషన్ కార్డు లేకపోవడంతో గృహ జ్యోతి పథకం వర్తించడం లేదు. కుటుంబం ఉండి రేషన్ కార్డు లేని వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గం చూపి గృహజ్యోతి కింద వర్తించేలా చేయాలని అర్హులంతా కోరుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం శ్రద్ధ చూపి అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకం అందే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# నిరుద్యోగుల పై కక్ష్య సాధింపు చర్యలు వద్దు



**-భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్**

**వేములవాడ జూలై 09 ( మన వార్త ప్రతినిధి)** డీఎస్సీ లో పోస్టులు పెంచి మెగా డీఎస్సీ ప్రకటించాలినీ మరో మూడు నెలలు వాయిదా వేయాలినీ గతా కొంత కాలంగా డీఎస్సీ అభ్యర్థులు ప్రభుత్వానికి విన్నవిస్తున పట్టించుకోకుండా డీఎస్సీ పరీక్ష తేదీలను యధావిధిగా జరుతాయని ప్రకటించడం,ఇది పూర్తిగా నిరుద్యోగల పై కక్ష సాధింపు చర్యగానే భావించాల్సి ఉంటుందని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ అన్నారు.... తెలంగాణ ఏర్పాటు ఉద్యమము నీరు, నిధులు, నియామకాలు మీద జరిగిందని, రాష్ట్రం ఏర్పడితే ఉద్యాగాలు వస్తాయానీ ఎందరో నిరుద్యోగ యువకులు ప్రాణాలు అర్పించారనీ అలా 1200 మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడింది అని , గతా ప్రభుత్వంలో ఈ నియామకాలు పక్రియా సరిగా జరగలేదని నిరుద్యోగ యువత అంత గతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేయడం వల్లనే, ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వము అధికారం లోకి వచ్చి సిఎం గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు అని.ఇప్పుడు గతంలో జరిగిన విధంగానే ఈ ప్రభుత్వం వ్యవహరించడం సరియైన నిర్ణయం కాదని అన్నారు.. గతా కొన్ని రోజుల క్రితమే టెట్ నిర్వహించి అందులో క్యాలిపై అయిన వారకి ప్రిపేర్ అవ్వడానికి కానీ సమయం ఇవ్వకుండా ఇంత తొందరగా పరీక్ష నిర్వహించడం వలన కొంతగా టెట్ క్వాలిపై అయిన వారికి త్రివ అన్యాయం జరుగుతుందని ఎన్ని రోజుల నుండి వేచి చిస్తూన వీరికి కూడా ప్రిపేరేషని మరో రెండు నెలలు అవకాశం ఇచ్చి డీఎస్సీ అభ్యర్థుల అందరికీ న్యాయం చేయాలని కోరారు,ప్రభుత్వ డీఎస్సీ నీ యదవిధిగా నిర్వహిస్తాం అంటే మాత్రం రేపటి రోజు నుండి పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమం లో భీమ్ ఆర్మీ నాయకులు నవీన్,విశాల్, శేఖర్,రాజు,ప్రదీప్, దినేష్,ప్రశాంత్ తదితరులు పాల్గోన్నారు.

# రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి...




**- బీజేపి మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి**

**కమలాపూర్,జులై 9 (మన వార్త ప్రతినిధి )** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు మరిచిపోయి మొద్దు నిద్ర పోతుందని భారతీయ జనతా పార్టీ కమలాపూర్ మండల శాఖ అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి అన్నారు .భారతీయ జనతా పార్టీ కమలాపూర్ మండల కమిటీ మరియు కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కమలాపూర్ మండల రెవెన్యూ తహసిల్దార్ కి రైతు సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన అనంతరం కట్కూరి అశోక్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన అన్నారు. అలాగే రెండు లక్షల రుణ మాఫీ చెయ్యాలని మరియు రైతు భరోసా ప్రతి ఎకరాకు ఖరీఫ్ రబీ పంటలకు ఎకరాకు పది హేను వేల రూపాయలు అందించాలని కౌలు రైతులకు సైతం సంవత్సరానికి పది హేను వేల రూపాయలు అందించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు. ప్రధానమంత్రి పంటల బీమా యోజనను తక్షణమే అమలు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని యెడల వేలాది మంది రైతుల తో భారతీయ జనతా పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిషోర్ మోర్చా జిల్లా అధ్యక్షులు గండు సారయ్య జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన ప్రధాన కార్యదర్శులు బండి కోటేశ్వర్ సింగబోయిన రవీందర్ యాదవ్ జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శులు పోడేటి బిక్షపతి మటం రమేష్ బాబు మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి మండల కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పెండ్యాల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ అసోసియేషన్ సాధారణ సమావేశం లో పాల్గొన్న ఎన్ సీ సంతోష్




**గజ్వేల్ జులై 9(మన వార్త ప్రతినిధి జీ మురళి)** తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆన్యువల్ జనరల్ బాడీ మీటింగ్ లో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కబడ్డీ అకాడమీ, బాచుపల్లి లో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్ కుమార్ ప్రధాన కార్యదర్శి కే.శివ కుమార్ పాల్గొన్నారు, ఈ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ లో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ చేస్తున్న జిల్లా,రాష్ట్ర స్థాయి కబడ్డీ ప్రోగ్రామ్లకు గాను మరియు 49వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు అంగరంగ వైభవంగా జరిపి విజయవంతం చేసినందుకు గాను అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఘనంగా సత్కరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో 33 జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు, ఈ సంవత్సరం 2024-25 సంవత్సరానికి రాష్ట్ర స్థాయి సీనియర్ మేన్ టౌర్నమెంట్ అదిలాబాద్ కి, ఉమెన్ హైదరాబాద్ కి, జూనియర్ బాయ్స్ జనగాం, జూనియర్ గర్ల్స్ నారాయణరావు పేట్,సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ వికారాబాద్ కి కేటాయించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివ కుమార్, కోశాధికారి కుంట సత్యం పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు సన్మానం




**గజ్వేల్ జులై 9(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో పన్నెండు సంవత్సరాలుగా విద్యను బోధిస్తున్న బదిలీపై వెళ్లిన ,ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ,రామకృష్ణ, నరేష్ కుమార్, పద్మ, విజయలక్ష్మి, జావేదున్న బేగం, ఘనంగా సన్మానం చేసిన అహ్మదిపుర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానం చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు గజ్వేల్ రామచంద్ర రెడ్డి, మాట్లాడుతూ విద్యార్థులకు బోధించిన సేవను మరువలేమన్నారు విద్యార్థి స్ఫూర్తితో ఎంతోమందికి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి పై చదువుల కోసం వెళ్లిన వారు ఉన్నారు. గురువులతో ఉన్న మాకు అనుబంధం తెలియజేశారు విద్యార్థులకు విద్యతోపాటు ఆటలో . కుడా ముందుకు సాగాలి అని అన్నారు విద్యార్థుల తో మంచి మాటలు చెబుతూ కలిసి ఉండేవారు , బదిలీపై వెళుతున్నందుకు మాకు ఉపాధ్యాయులకు తీరని లోటుగా అనిపిస్తుంది కానీ, బదిలీ అనేది మరుతు ఉంటుంది అన్నారు అనంతరం ఉపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ ఈ మధ్యనే బదిలీపై వెళ్లడం విద్యార్థులు గుర్తుపెట్టుకోవడం మాకు సాధ్యం కానీ విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తించి మమ్మల్ని సన్మానం చేయడం మాకు చాలా సంతోషంగా ఉందన్నారు బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమైన విషయం కానీ 12 సంవత్సరాలు విద్యను బోధించి వెళ్లడం మీ పిల్లలకు విద్యను బోధించడం మాకు భగవంతుడిచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు .అలాగే మీ పిల్లలను పై చదువులకు వెళ్ళలని ఆశిస్తున్నాను ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ప్రధాన ఉపాధ్యాయుడు సుగుణాకర్ , గజ్వేల్ రామచంద్ర రెడ్డి,బోయిని రామ్ చంద్రం, గజ్వేల్ నరేందర్ రెడ్డి,బోయిని బిక్షపతి ,వోంకా బాలయ్య ,ఆర్మూలా రామచంద్రం.తదితరులు పాల్గోన్నారు

## ఎన్నికలలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలి..



**–సిపిఎం ఇల్లందకుంట మండల కార్యదర్శి చెలుపూరి రాము...**

**ఇల్లందకుంట, జూన్ 09 : మన (వార్త ప్రతినిధి )** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం ఇన్చార్జి తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం ఇల్లందకుంట మండల కార్యదర్శి చెలుపూరి రాము. మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో క్రింది హామీలను ఇచ్చే అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఈ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు మేనిఫెస్టో ఇచ్చిన హామీలు మహాలక్ష్మి ,పెట్టుబడి సాయం అన్నదాతకు అందలేదు. వెంటనే రైతు భరోసా పథకం ద్వారా ఖరీఫ్ సీజన్ గాను ఎకరానికి 7500 రైతుల అకౌంట్లో వేయాలి.ధరణి భూ సమస్యలు పరిష్కరించాలి. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి. ప్రైవేట్ హాస్పిటల్లో దోపిడీని అరికట్టాలి అని అన్నారు . పై సమస్యల పరిష్కరం కోసం ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు కొత్తూరు మల్లయ్య, గురుకుంట్ల బాబు, జంబు కం వెంకన్న, రాజు, ఐలయ్య, శంకర్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు చేసుకున్న బీసీ విద్యార్థులందరికి సీట్లు కేటాయించాలి



**కరీంనగర్,జులై 09( మన వార్త ప్రతినిధి):** ప్రభుత్వ బీసీ కళాశాల వసతి గృహాల్లో దరఖాస్తు చేసుకున్న బీసీ విద్యార్థులందరికీ సీట్లు కేటాయించాలనీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ మరియు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ కు రాష్ట్ర సచివాలయం లో వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మంత్రి కి బీసీ విద్యార్థుల సమస్యలపై వివరిస్తూ కరీంనగర్ జిల్లాలోనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు వసతి లేక సంక్షేమ వసతి గృహాల్లో సీట్లు లభించక చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రస్తుతం ఉన్న బీసీ సంక్షేమ వసతి గృహాల్లో 150 మంది విద్యార్థులకు మాత్రమే వసతి కల్పిస్తున్నారని అన్నారు. కానీ వాటి గృహాల్లో వసతి కోసం అంతకంటే మూడింతలు ఎక్కువ మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారని తెలిపారు. అధిక సంఖ్యలో విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్న దృష్ట్యా సీట్ల సంఖ్య 150 నుండి కనీసం 300 వరకు పెంచాలని విజ్ఞప్తి చేశారు.బీసీ సంక్షేమ సంఘం అఖిల పక్ష నాయకులు బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు తుంగలో తొక్కిన కాంగ్రెస్



**అమీన్పూర్, జూలై 9 ( మన వార్త ప్రతినిధి డి.రాము):** రైతులకు మాయమాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి ఆరోపించారు.రైతు సమస్య లు పరిష్కారం చేయాలనీ కోరుతూ బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అమీన్పూర్ మండల బీజేపీ అధ్యక్షులు ఈర్ల రాజు ఆధ్వర్యంలో అమీన్పూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఈర్ల రాజు మాట్లాడుతూ 2లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని ప్రధాని రైతు పదకాలు అమలు చేయాలని రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా అమీన్ పూర్ తహసీల్దార్ కు మెమోరాండం అందజేశారు ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి మండల బీజేపీ అధ్యక్షులు ఈర్లరాజు అంజిరెడ్డి శ్రీహరి బీజేపీ ఉప అధ్యక్షురాలు రమాదేవి నాయకురాలు లత సంధ్య శంకర్ పెద్ద వీరేష్ మరియు బీజేపీ నాయకుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు పట్టించుకోని అధికారులు




**మంచిర్యాల్ జూలై 09 (మన వార్త ప్రతినిధి)** పట్టణంలోని పాలచెట్టు డబుల్ బెడ్ రూమ్ ల వద్ద గల కాలి స్థలాలను కొందరు ఏదేచ్ఛగా కబ్జా చేసి నివాసాలు ఆడుతున్నారు. కాల్ బెల్ట్ రోడ్డు పక్కన ఇటీవలే కొందరు పెద్ద ఎత్తున స్థలాన్ని కబ్జా చేస్తున్నారని స్థానికులు ఆలపిస్తున్నారు. ఖాళీ స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు జరుగుతున్న సదరు అధికారులు ఎవరు పట్టించుకోకపోవడం శోచనీయం. గతంలో నిరుపేదల నివాసాల కోసం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తాసిల్దార్ కార్యాలయం పాల చెట్టు సమీపంలో ఉన్నటువంటి 36 ఎకరాల స్థలాన్ని డబుల్ బెడ్ రూమ్ గృహాల కోసం కేటాయించింది. ప్రస్తుతం డబులు బెడ్ రూమ్ గృహాలు పూర్తయ్యాయి. కోల్ బెల్ట్ రోడ్డు పక్కన బతుకమ్మ ఘాట్ ఆనుకొనిఉన్నటువంటి స్థలాలను కొందరు కబ్జా చేస్తూ ఉన్నారు. మిగతా స్థలాలు కబ్జా గురికాకముందే సంబంధిత తాసిల్దార్ సిబ్బంది మేలుకోవాలని పలువురు కోరుతున్నారు. అధికారులు స్థలాల ఆక్రమణ పై ఏ విధంగా స్పందిస్తారు ఎలాంటి చర్యలు చేపడుతారు వేచి చూడాలి
స్థానికులు ఆలపిస్తున్నారు.

## బొగ్గు బావుల వేలంపాటలకు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు



**మంచిర్యాల్ జూలై 09 (మన వార్త ప్రతినిధి)** ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక జీఎం కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలు మంగళవారం రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను మందమరి గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి సాలేంద్ర సత్యనారాయణ సహాయ ఏరియా కార్యదర్శి భీమనాథుని సుదర్శన్ బ్రాంచ్ నాయకులు కంది శ్రీనివాస్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగ మల్లేష్ ను దీక్ష కార్ల మెడలో దండలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బొగ్గు బ్లాక్ లను వేలవేడమంటే పెట్టుబడుదారులకు లాభం చేకూర్చడమేనని మండిపడ్డారు. తెలంగాణలోని నాలుగు బ్లాకులను ఎలాంటి నిబంధన లేకుండా సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు .ఇప్పటికే కార్మిక వర్గం ఈ బొగ్గు భాగుల కోసం పెద్ద ఎత్తున నిరసనలు దారుణాలు రాస్తారో చేస్తున్నారని తెలిపారు. సింగరేణిలో త్వరలో దాదాపు బొగ్గుని నిక్షేపాలు లేక 15కుపైగా గనులు మూతపడుతున్నాయని ఉపాధి అవకాశాలు పూర్తిగా కనుమరుగాయే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బొగ్గు బాల వేలం పాటలను రద్దు చేయాలని కేంద్రాన్ని కోరాలన్నారు .అదేవిధంగా తెలంగాణలోని నాలుగు బ్లాగుల విషయంలో చొరచూపి సింగరేణి కేటాయించేలా ఒత్తిడి తేవాలని చెప్పారు. సింగరేణిలో కార్మిక గుర్తింపు సంఘంగా వేలంపాటల విషయంలో రాజులేని పోరాటాలు చేస్తామన్నారు. సింగరేణి సమస్త అభివృద్ధి ఉద్యోగుల పిల్లల భవిష్యత్తు కోసం తాము ఎలాంటి త్యాగాలుగా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. తాము చేసే పోరాటాలలో కార్మిక వర్గం కదం తొక్కాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరవకొండ ఆంజనేయులు అన్ని గనుల ఫిట్ కార్యదర్శిలు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉద్యోగం కల్పించి ఈ నిరుపేద వికలాంగుడిని ఆదుకోవాలి..



**–వికలాంగుడు ఓదెల నరేష్...**

**వేములవాడ జూలై 09 ( మన వార్తా ప్రతినిధి )** కుటుంబ పోషణ ఇబ్బందికరంగా వుంది ప్రభుత్వం ఉద్యోగం కల్పించి ఆదుకోవాలి అని ముఖ్యమంత్రిని,మంత్రులను వేడుకుంటున్నాడు. వివరాలలోకి వెళితే కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి చెందిన మధ్య తరగతి కుటుంబానికి చెందిన ఓదెల నరేష్ అనే వికలాంగుడు డిగ్రీ,ఐటిఐ వరకు చదివాడు. పనిచేయని స్థితిలో ఉన్న వృద్ధ తల్లిదండ్రులతో జీవనం కొనసాగిస్తున్నాడు. 2016 నుండి అనేక రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు .కరోన కష్టకాలంలో మాస్కులు, చలికాలంలో దుప్పట్లు, ఎండాకాలంలో వాటర్ బాటిల్లు పంపిణీ,అన్నదాన కార్యక్రమాలు రకరకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు.చిన్న చిన్న కూలి పని చేసుకుంటూ,వేములవాడ దేవస్థానం వద్ద క్యారీబ్యాగ్స్ సెల్ చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ప్రస్తుత కాలంలో పెరిగి పోతున్న నిత్యావసర ధరలతో బ్రతకడం చాలా కష్టంగా ఉంది ఇటు ఉద్యోగం లేక నా తల్లిదండ్రులను ఎలా పోషించలో దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నాడు.ఉద్యోగం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ప్రభుత్వ విప్ ఆది శీనున్న కు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కు మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలను కలసి చాలాసార్లు వినతిపత్రాలు ఇచ్చి వేడుకున్నాడు.స్థానిక వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఏదైనా ఒక ఉద్యోగం కల్పించి మంత్రులను వికలాంగుడు వేడుకుంటున్నాడు. డిగ్రీ, ఐటిఐ వరకు చదువుకున్నడు నేను 2011 నుండి అనేక రకాల పోటీ పరీక్షలకు పోటీపడుతున్నా కానీ నాకు ఎప్పుడూ కూడా విజయం దక్కలేదనీ కన్నీరు మున్నీరు అయి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో నా బతుకు మారుతుందని, ప్రభుత్వం మాలాంటి వికలాంగున్ని గుర్తించాలి అని వికలాంగుడు నరేష్ కోరుతున్నాడు .ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి నా ఊపిరి ఉన్నంతకాలం రుణపడి ఉంటానని వేములవాడ రాజన్న సాక్షిగా వెడు కుంటున్నాడు.

## తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం నాయకులు మోకాళ్లపై నిరసన ..




**–ప్రజా సమస్యలు పరిష్కరించాలి.**
**–ఇచ్చిన హామీలు నెరవేర్చాలి.**
**–సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**

**జమ్మికుంట, జూలై 09( మన వార్త ప్రతినిధి):** మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను కాపాడాలని, పేద ప్రజలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా 18 సంవత్సరాల నుండి ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు ప్రకటించి ఇవ్వాలన్నారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ పెట్టుబడి సాయం అన్నదాతకు అందలేదు. వెంటనే రైతు భరోసా పథకం ద్వారా ఖరీఫ్ సీజన్ గాను ఎకరానికి 7500 రైతుల ఖాతాలలో వేయాలన్నారు. వ్యవసాయ కూలీలకు 12000వేలు,కౌలు రైతులకు 15000వేలు నేరుగా వారి ఖాతాలలో వేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీ ప్రకారం ఇంటి స్థలం లేని వారికి 200 గజాల స్థలాన్ని కేటాయించి,ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇవ్వాలన్నారు.యువతకు నిరుద్యోగ భృతి నిరుద్యోగి ఖాతాలలో వేయాలన్నారు.పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు.రైతులు పండించిన అన్ని రకాల పంటలకు క్వింటాల్కు బోనస్ 500 ప్రకటించి అమలు చేయాలాన్నారు. ఆన్లైన్ ఇబ్బందులతో గృహజ్యోతి పథకానికి అర్హులు కానీ వారందరికీ గృహ జ్యోతి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ధరణి భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని, ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీనిఅరికట్టాలని డిమాండ్ చేశారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, వాగ్దానాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, నాయకులు చెలుపూ రి రాములు, దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, జక్కుల రమేష్, రావుల ఓదెలు, కన్నం సదానందం, సిరికొండ పోచయ్య, రాజు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి..

**–టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ...**

**జమ్మికుంట, జూలై 09( మన వార్త ప్రతినిధి):** వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ కు వినతి పత్రం ఇచ్చిన జర్నలిస్టులు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు వృత్తిలో భాగంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. వొడితల ప్రణవ్ జర్నలిస్టులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జర్నలిస్టులు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉంటుందని చెప్పారు. గత ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను,ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేసిందని రానున్న రోజుల్లో కూడా జర్నలిస్టు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని ప్రణవ్ తెలిపారు. మీ యొక్క సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని ప్రణవ్ జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల యోహన్ ,అయిత రాధాకృష్ణ ఖాజా ఖాన్, దొడ్డే రాజేందర్ ప్రసాద్, ఏబూసి సంపత్, కోక్కుల శ్రీరామ్, టి. రాజు, అంబాల శ్రీరామ్, అంబాల రాజు, రఫీ, రవి కృష్ణ, సంతోష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సీలింగ్ భూములంటూ అనుమతులు ఉన్న ఇండ్ల కూల్చివేత




- బాదితులను పరార్శించిన ఎంపీ ఈటెల రాజేందర్.
- కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై తీవ్ర అసహనం.
- రాజకీయ కక్షల కోసం అమాయకుల ఇండ్లను కూల్చివేసారు. మేయర్ జక్క వెంకట్ రెడ్డి.

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 9, (మన వార్త)** రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన ఈ సంఘంటన మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని పర్వాతాపూర్ లో జరిగింది.ఓ మాజీ ఎమ్మెల్యే రాజకీయ కక్ష సాధింపులకు అమాయక ప్రజల ఇండ్లు సోమవారం ఉదయం పర్వతాపూర్ సర్వేనెంబర్1 లోని ఇండ్లను అధికారులు కూల్చివేశారు. అయితే ఆ ప్రాంతంలో వందల ఇండ్లు ప్రభుత్వ అనుమతులతో నిర్మాణం అవుతున్నాయి. కానీ అధికారులు సీలింగ్ ల్యాండ్ ఉందంటూ వందల ఇండ్ల మధ్యలో ఉన్న ఓ నాలుగు ఇండ్లను మాత్రమే ఎంపిక చేసుకొని కూల్చివేతలు షూరూ చేశారు. విషయం తెలుసుకున్న మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు, కాలనీవాసులు, ప్రజలు సంఘటన స్థలానికి వెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేయగా మేయర్ అని చూడకుండా పోలీసులు మేయర్ ను కింద పడేయడంతో పాటు బీఆర్ఎస్ కార్పొరేటర్లను, నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. ఈ గొడవ తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను వడ్డీతో సహా చెల్లిస్తామని. ప్రజా పరిపాలన పేరుతో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆస్తులను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇండ్లకు కూల్చివేత విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ సంఘటన స్థలానికి వచ్చి అధికారుల, కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అనుమతులతో నిర్మించుకుంటున్న ఇండ్లను ఎలా కూల్చివేస్తారంటూ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అద్యక్షులు బండారి రవీందర్, కార్పోరేటర్లు కొల్తూరి మహేష్, బచ్చ రాజు, మద్ది యుగేందర్ రెడ్డి, కౌడే పోచయ్య, కౌడే పోచయ్య, ఎంపల్ల అనంత రెడ్డి, మధు సూధన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బండి సతీష్ గౌడ్, అలువాల దేవేందర్ గౌడ్, రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్ ట్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

**వేములవాడ జూలై 09 ( మన వార్త ప్రతినిధి )** వేములవాడ కోర్టులో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. మంగళవారం పట్టణంలోని భీమేశ్వర గార్డెన్ లో ఏర్పాటుచేసిన ఓటర్ కృతజ్ఞత సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయనకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం న్యాయవాదులతో కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ వేములవాడ రెవెన్యూ డివిజన్, పోలీస్ సబ్ డివిజన్ లో భాగమైన కోనరావుపేట మండలం ప్రస్తుతం సిరిసిల్ల కోర్టు పరిధిలో ఉన్నందున దానిని వేములవాడ కోర్టు పరిధిలోకి తీసుకురావాలని, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎక్కువగా కేసులు ఉన్నందున అదనపు కోర్టు ఏర్పాటుకు, అలాగే ప్రస్తుతమున్న కోర్టు భవనంపైన మొదటి అంతస్తు నిర్మాణములకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని వినతి పత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవదూత రజనీకాంత్, న్యాయవాదులు తిరుమల్ గౌడ్, పొత్తూరి అనిల్ కుమార్, వేముల సుధాకర్ రెడ్డి, కటకం జనార్ధన్, రేగుల రాజ్ కుమార్, తోట శేఖర్, గుజ్జే మనోహర్, కనపర్తి రాజశేఖర్, గుడిసె క్రాంతి ఉన్నారు.

# ఆలయాలను అభివృద్ధి చేస్తా

–బండి సంజయ్ కుమార్..



**వేములవాడ, జూలై 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని వేములవాడ, కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేసి తీరుతానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. ఆయా ఆలయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్ ను కలిశానన్నారు. అవసరమైతే ఆయనను సైతం ఎములాడకు తీసుకొచ్చేందుకు క్రుషి చేస్తానన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దక్షిణకాశీ వేములవాడకు విచ్చేసిన నేపథ్యంలో ఎములాడ రాజరాజేశ్వర ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత ఇంకా పెరిగిందన్నారు. ఎములాడ రాజన్నతోపాటు కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాల అభివృద్ధి కోసం ఒక ప్రణాళిక ప్రకారం కసితో పనిచేస్తున్నానని తెలిపారు.

## పీర్జాదిగూడలో ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం



**– ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, తుంగతుర్తి రవి.**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 9, (మన వార్త)** పీర్జాదిగూడలోని మానసనగర్ రేణుక ఎల్లమ్మ టెంపుల్‌లో జరిగిన కళ్యాణానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని తీర్థ ప్రసాదలను అందుకోవటం జరిగింది. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ కార్పొరేషన్ ప్రజలు అష్టైశ్వర్యాలతో,సుఖసంతోషాలతో సంక్షేమంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో కవిడె కుమార్, ఆలయ చైర్మన్ మురళి గౌడ్,ఆలయ ప్రెసిడెంట్ గణేష్ గౌడ్,రాజుగౌడ్,విష్ణువర్ధన్ గౌడ్,శివగౌడ్,పుట్టగిరి,అరుణ్ భారీ సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కుమార్ సమక్షంలో మెరుపుల పరుశురాం చేరిక



**చందుర్తి జూలై 09 ( మన వార్త ప్రతినిధి)** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ మెరుపుల పరుశురాం మంగళవారం బిజెపి పార్టీలోకి చేరారు. చందుర్తి మండల కేంద్రంలో సిసి రోడ్డు నిర్మాణానికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కాగా పరుశురాం పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, చెన్నమనేని వికాస్ రావు, సిరికొండ శ్రీనివాస్, పొంచెట్టి రాకేష్,అనంతపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఐతం వంశీ నాయకులు రాజబాబు,ఐతం సాగర్,అక్షయ్,సేలంద్ర వేణు పోలె ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు



**శంకరపట్నం,జూలై 09(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండల కేంద్రంలో కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై వెళుతున్న నంబర్ ప్లేటు లేని వాహనాలను మంగళవారం హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ స్థానిక ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి,ల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ,వాహనదారులు తప్పనిసరిగా నంబర్ ప్లేట్ లేని వాహనాలను నడవవద్దని కాగితాలు, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని చిన్నపిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వకూడదని వాహనదారులను హెచ్చరించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

## వేములవాడ రాజన్న ఆలయ 38 రోజుల హుండీ ఆదాయం..



**వేములవాడ, జూలై 09 (మన వార్త ప్రతినిధి నందు రావు ):** వేములవాడ రాజన్న ఆలయ 38రోజుల హుండీ ఆదాయం 1కోటి, 88లక్షల, 69వెయిల, 697రూపాయలు. బంగారం, 360గ్రాముల, 100 మిలిగ్రాములు. చూసారు వెండి, 14కిలోల, 150 గ్రాములు. ఈఓ కె వినోద్ రెడ్డి ,ఏ ఈ ఓ లు పర్యవేక్షకులు ఆలయ సిబ్బంది తో పాటుగా ఏసీ కార్యాలయం పరిశీలకులు సత్యనారాయణ లతో పాటుగా లలిత సేవ సమితి వారిచే స్వచ్ఛంద సేవకులు హుండీ లెక్కింపు లో పాల్గొన్నారు. ఎస్పీఎఫ్ సిబ్బంది వారు భద్రత ఏర్పాట్లు చూసారు.

## గానకోయిల పురష్కారానికి వడ్లకొండ అనిల్ కుమార్ ఎంపిక




**శంకరపట్నం,జూలై 09(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**తెలంగాణ ఉద్యమ గాయకుడు ధూంధాం కళాకారుడు వడ్లకొండ అనిల్ కుమార్ ఉద్యమ గానకోయిల పురస్కారంకు ఎంపిక అయ్యాడు. గాయకుడిగా వడ్లకొండ అనిల్ కుమార్ కు ఎంతో మంచి పేరుంది. అందుకే అతనికి ఈ పురస్కారానికి ఎంపిక చేసామని ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేకల చంద్రశేఖర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ముక్కెర సంపత్ కుమార్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అనిల్ కుమార్ మిత్రులు శ్రేయోభిలాషులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఐసీసీ బాస్‌గా జైషా.. ఏకగ్రీవంగా ఎన్నికకు రంగం సిద్ధం?



తన హయాంలో భారత క్రికెట్‌ను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన బీసీసీఐ సెక్రటరీ జై షా ఇప్పుడు ఐసీసీ అధ్యక్ష పదవిపై కన్నేసినట్లు సమాచారం. వాస్తవానికి వచ్చే నవంబర్‌లో ఐసీసీ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఈ మేరకు బీసీసీఐ ప్రస్తుత కార్యదర్శి జే షా ఈ పదవికి బలమైన పోటీదారుగా పరిగణించారు. ఈ పదవికి జై షా ఎంపికైతే ఐసీసీకి అత్యంత పిన్న వయస్కుడైన ప్రెసిడెంట్ అవుతాడు. క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం, ఐసీసీ అధ్యక్షుడిగా జై షా బాధ్యతలు స్వీకరిస్తారా లేదా అనే దానిపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. షా ఎంపికైతే ఐసీసీ అధ్యక్షుడిగా మూడేళ్లపాటు కొనసాగుతారు. ఆ తరువాత BCCI రాజ్యాంగం ప్రకారం 2028 లో భీసీసీఐ అధ్యక్షుడిగా అర్హత పొందుతాడు. ఐసీసీ అధ్యక్షుడిగా జై షా ఎన్నికైతే, ఐసీసీ ప్రధాన కార్యాలయాన్ని దుబాయ్ నుంచి ముంబైకి తరలించే ఆలోచనలో ఉన్నారని అంతర్జాతీయ మీడియాలో ఊహాగానాలు వచ్చాయి. కానీ జై షా మాత్రం దీని గురించి ఆలోచించలేదు. బదులుగా, అతను ఐసీసీలో మార్పు తీసుకురావడానికి ఆసక్తి చూపుతున్నట్లు అతని సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. ఇప్పుడు జరగనున్న వార్షిక సదస్సులో ఐసీసీ అధ్యక్షుడి ఎన్నికల షెడ్యూల్‌ను అధికారికంగా రూపొందిస్తారని భావిస్తున్నారు. కాగా, జులై 19న జరిగే వార్షిక సమావేశంలో అసోసియేట్ మెంబర్ డైరెక్టర్ల ఎన్నిక జరగనుంది.

# లక్ష్య స్కూల్ ను రద్దు చేయాలని పలు విద్యార్థి సంఘాల ఆందోళన



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 9, (మన వార్త)** రంగారెడ్డి జిల్లాలో సామానగర్ శారద నగర్ లోని ఓ ప్రైవేటు పాఠశాల అవినీతి బాగోతం ఇది. లక్ష్య స్కూలు కాసులు దండుకునే విధంగానే ఎలాంటి ప్రభుత్వం అనుమతులు బోధన అనుమతులు లేకుండా ఏకంగా 2024, 2025 సంవత్సరానికి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తోంది. రంగారెడ్డి జిల్లాలోని విద్యాధికారులు కునుకు నిద్ర వహిస్తున్నారో ఏమో తెలియదు గానీ లక్ష్య స్కూలు యాజమాన్యం పనితీరుకు గొడ్డలిపెట్టుగా మారుతుంది. అనుమతులు లేవు అని ప్రశ్నిస్తున్న మీడియాని లోపలికి రానీయకుండా చెలాయిస్తూఇక ఎంఈఓ హరి నాయక్ ప్రభుత్వ అనుమతులు లేవు వాటికి కొన్ని కారణాలవల్ల ఇవ్వలేదు అని చెబుతున్న అది పెడచెవిన పెడుతూ స్కూల్ యాజమాన్యం మా దగ్గర అన్ని అనుమతులు ఉన్నాయి మీరెవరు ప్రశ్నించడానికి అంటూ హుకుం ను చెలాయిస్తూ ప్రశ్నిస్తున్న తెలంగాణ జర్నలిస్టులను బెదిరింపులకు దిగడం ఇప్పుడు సర్వత్ర చర్చనీయాంశమైంది. ఇంతకీ లక్ష్య స్కూలు పై ఇన్ని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో విద్యాశాఖ చర్యలు తీసుకుంటుందా? తీసుకోవట్లేదా ? అన్న విషయం పై పలు విద్యార్థి సంఘాలు తీవ్రమైన చర్చలు జరుపుతూ తీసుకోకపోతే రాబోయే రోజుల్లో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాన్ని జరపడానికి కార్యకలాపాలు సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా లక్ష్య స్కూలుపై ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని దీనిపై వివిధ మీడియా ఛానల్లో అన్ని వాస్తవ రుజువు పత్రాలతో సైతం ఆధారాలు చూపిస్తున్న విద్యాశాఖ పూర్తిగా మొద్దు నిద్ర పోతోంది. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదన్నట్టుగా ఇప్పటికైనా విద్యాశాఖ ఈ పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు మీడియా ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు హెచ్చరిస్తున్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు



**శంకరపట్నం,జూలై 09(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండల పరిధిలోని కన్నాపూర్, ధర్మారం గ్రామలలో గ్రామ దేవత అయిన రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఐదు సంవత్సరాలకు ఒక్కసారి జరిగే ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటి నుండి ఎల్లమ్మ బోనంతో మహిళలు ఒక్క పొద్దులు ఉండి అందంగా అలంకరించిన ఎల్లమ్మ తల్లి బోనాలను ఊరేగింపుగా తీసుక వచ్చి ఆలయం చుట్టూ తిప్పి బోనాలలో చేసిన నైవేద్యాలు సమర్పించి,ఘనంగా మొక్కలు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## వర్షంపడితే సముద్రాన్ని తలపిస్తున్న సుజాతనగర్..



**–విష కీటకాలు వస్తాయని స్థానికుల భయాందోళన**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 9 (మన వార్త ప్రతినిధి ఫాల్గుణ )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో చినుకు పడిందంటే సముద్రాన్ని తలపిస్తుంది .వర్షపు నీరు సైడ్ కాలవలు ద్వారా పొంగిపొర్లి ఇండ్లలోకి వస్తున్న పరిస్థితి రహదారుల వెంట చూస్తే చిన్నపాటి చెరువులు కుంటలను తలపిస్తున్న దుస్థితి ఏర్పడింది. విష కీటకాలు వస్తాయని స్థానికుల భయాందోళన చెందుతున్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతూ అధికారులకు మొరపెట్టుకుంటున్నారు పక్క డ్రైనేజీలు నిర్మించాలని అలాగే పంట కాలువలకు వెళ్లే నీరు కూడా సైడ్ కాలువల ద్వారా పంపించడం వల్ల చిన్న వర్షపు చుక్క పడిన ఇండ్లలోనికి మురికి నీరు చేరి రకరకాల వ్యాధులకు గురిచేస్తున్నాయి వచ్చే వర్షాకాలం సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ అవకాశం ఉంది కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ ప్రజల సమస్యను గుర్తించి వ్యాధులు రాకుండా కాపాడుతారని ప్రజలు కోరుకుంటున్నారు

## నూతనంగా చత్రపతి శివాజీ మున్నూరు కాపు కమిటి ఏర్పాటు



**గంభీరావుపేట,జూలై 9 (మనవార్త ప్రతినిధి** గంభీరావుపేట మండలంలో నూతనంగా చత్రపతి శివాజీ మున్నూరు కాపు కమిటి ఏర్పాటు. సంఘం లో నూతన బాడీ ఏర్పాటు చేయడమైనది దేనికిగాను అధ్యక్షునిగా జిల్లాల పరశురాములు ఉపాధ్యక్షులుగా చెల్లాపురం దేవయ్య నాయకపు నాయకపు నర్సింలు నర్సింలు అక్క పెల్లి పెద్దబాలయ్య ప్రధాన కార్యదర్శిగా పల్లె శీను,కోశాధికారిగా వేశాల రాజుసంయుక్త కార్యదర్శులుగా పంతుల వారి శంకర్ పొన్నాల సంతోష్ ఆకుల ప్రశాంత్ కొట్టే బాలరాజు నరని రాజు,గౌరవ సలహాదారులు అక్క పెల్లి సిద్ధరాములు ఆకుల వీరయ్య వేషాల పెద్ద రామచంద్రం గంధపు రామచంద్రం దండు శ్రీకాంత్,కార్యవర్గ సభ్యులు జిల్లాల రాజయ్య వేషాల రమేష్ దేశెట్టి శంకర్ సిరిపురం శంకర్ సిరిపురం రాజు మద్దికుంట శీను పొన్నాల అంజయ్య నారాయణ పెద్ద దేవయ్య గంధపు రాములు వేషాల చిన్న రామచంద్రం పల్లె అంజయ్య,ఈ కమిటీకి ముఖ్య కార్యవర్గ సభ్యులు కూర సురేష్ ,సిరపురం అంజయ్య, మేకార్తి శీను వీరి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు

# కాంగ్రెస్ కండువా కప్పుకోగానే మీరు నీతిమంతులయ్యారా

**- పీర్జాదిగూడ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్.**
**- పార్టీ మారలేదనే కక్ష్యతోనే అమాయకుల ఇండ్ల కూల్చివేతలు.**
**- బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీకప్పుకోగానే తప్పులు కనిపిస్తున్నాయా.**
**- కాంగ్రెస్ కార్పొరేటర్లను ప్రశ్నించిన బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు.**





**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 9, (మన వార్త)**పీర్జాదిగూడ బీఆర్ఎస్పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షులు బండారి రవీందర్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీర్జాదిగూడ పాలకవర్గం ఏర్పడి దాదాపు నాలుగున్నర సంవత్సరాలు గడుస్తుందని ఏనాడు సీలింగ్ భూమి అనని కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లగానే అన్ని మారుతాయా అని ప్రశ్నించారు. ఆ స్థల భూస్వామి, ప్లాట్లు చేసి అమ్మింది ఇద్దరు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని అమ్మిన వారే నేడు అది సీలింగ్ ల్యాండ్ అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లే అనిపిస్తుందని అన్నారు. కార్పొరేటర్లమందరం కలిసిమెలిసి అందరి ఐక్యమత్యంతో పీర్జాదిగూడ నగరాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ తీర్చిదిద్దిన మనం అడ్డదారిన మేయర్ పీఠం కోసం పావులు కదపడం మీకు తగునా అని అన్నారు. మేయర్ కావాలని అమర్ సింగ్ పగటి కలలు కంటు డబ్బు ఉంటే ఎదైనా చేయవచ్చనే భావంతో ఉన్నాడని ఆయనకి కనీసం వాళ్ల డివిజన్ ప్రజలను గుర్తుపడుతాడా,మామ ఎత్తు జిత్తులతో మేయర్ కావచ్చనే ఊహాగానాలలో ఉన్నాడను తెలిపారు. వ్యక్తిగత తగాదాలు ఉంటె వ్యక్తిగతంగానే గా చూసుకోవాలి కానీ ప్రజల ఆస్తుల జోలికి పోవడం సిగ్గుచేటని ఇది రాజకీయ వ్యభిచారంతో సమానమన్నారు. ఇప్పటికైనా భవిష్యత్తులో అందరం కలిసిమెలిసి పార్టీలకు అతీతంగా పీర్జాదిగూడ నగర ప్రజలకు మెరుగైన పాలన అందించే విదంగా ఉందామని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడె పోచయ్య, హరిశంకర్ రెడ్డి, మదుసూదన్ రెడ్డి,అనంత రెడ్డి, బచ్చరాజు, కొల్తూరి మహేష్, బీఆర్ఎస్ పార్టీ నగర ప్రదాన కార్యదర్శి రఘువర్దన్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,మనోరంజన్ రెడ్డి,మహిళ అద్యక్షురాలు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పారిస్‌కు వెళ్లే భారత ఒలింపిక్ జట్టులో ఇద్దరు ఏపీ అమ్మాయిలు..

జులై 26 నుంచి ఆగస్టు 11 వరకు జరగనున్న పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనే భారత బృందంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు మహిళా అథ్లెట్లు జ్యోతి యర్రాజీ (24), దండి జ్యోతిక శ్రీ (23) చోటు దక్కించుకున్నారు. మహిళల 100 మీటర్ల పరుగు పందెంలో వైజాగ్ హర్డిలర్ జ్యోతి పాల్గొంటుంది. అలాగే, పశ్చిమగోదావరి జిల్లా తణుకుకు చెందిన జ్యోతిక శ్రీ 4ఐ400 మీటర్ల రిలే టీమ్‌లో పాల్గొంటుంది. ఇద్దరు అథ్లెట్లు వేర్వేరు కుటుంబ నేపథ్యాల నుంచి వచ్చారు. జ్యోతి పేద కుటుంబం నుంచి వచ్చింది. ఆమె తండ్రి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు కాగా, తల్లి పనిమనిషిగా పనిచేస్తోంది. మరోవైపు, జ్యోతిక శ్రీ డాక్టర్ కావాలనుకుంది. అయితే మాజీ బాడీబిల్డర్ అయిన ఆమె తండ్రికి ఉన్న అభిరుచి మేరకు అథ్లెటిక్స్ వైపు మొగ్గు చూపింది. బహామాస్‌లో జరిగిన ఫైనల్ క్వాలిఫికేషన్‌లో 51.36 సెకన్ల టైమింగ్‌తో దూసుకెళ్లిన జ్యోతిక ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. అథ్లెటిక్స్ అత్యున్నత దశలో దేశానికి ప్రాతినిధ్యం వహించిన ఇద్దరు క్రీడాకారులను రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అభినందించారు. "ఎన్నో ఏళ్లపాటు శ్రమకు ఫలితం దక్కింది. వారు ఒలంపిక్స్‌లో తమ పతక కలను అచంచలమైన సంకల్పంతో సాధిస్తారని అనుకుంటున్నాను. వారిద్దరూ విజయం సాధించాలని కోరుకుంటున్నాను. వారు మనందరినీ గర్వపడేలా చేస్తారని నమ్ముతున్నాను"అంటూ మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. తాజాగా అప్‌డేట్ చేసిన ప్రపంచ అథ్లెటిక్స్ క్వాలిఫైడ్ అథ్లెట్ల జాబితాలో జ్యోతి యర్రాజీ ఒలింపిక్స్‌లో మొదటి భారతీయ 100 మీటర్ల హర్డిలర్‌గా అవతరించింది. కాగా, జ్యోతి యర్రాజీ ఈ గేమ్స్‌లో మొదటి భారతీయ 100 మీటర్ల హర్డిలర్‌గా చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది.